# مَسَائِلُ الطَّهَارَةِ

# 5. పరిశుభ్రత విధానములు

మతసిద్ధాంతం 15 : సంభోగము తరువాత గుసుల్ (శిర స్నానము) చేయుట ఫరజ్ (ధైవాజ్ఞ)

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : إِذَا جَلَسَ أَحَدُكُمْ بَيْنَ شُعَبِهَا الْأَرْبَعِ ثُمَّ جَهَدَهَا فَقَدْ وَجَبَ الْغُسْلُ. مُتَّفَقٌ عَلَيْهِ. وَزَادَ مُسْلِمٌ وَإِنْ لَمْ يُنْزِلْ.

హజ్రత్ అబూహురైరా (ర.అ) ఇలా పలికారు : రసూలుల్లాహ్ (స.అ.సం) గారు ఇలా ఉపదేశించారు. "ఏ పురుషుడైనా తన భార్యతో సంభోగము చేసిన వారిద్దరికి గుసుల్ చేయుట ఫరజ్ (తప్పని సరియైన విధి) యైపోతుంది. (బుఖారీ మఱియు ముస్లిం)

ముస్లిం హదీసులో ఈ పదములు అధికముగానున్నవి. "స్ఖలనము కాకపోయినా సరే" (అనగా స్ఖలితము కాకపోయినా సంభోగము చేసినప్పుడు తప్పక శిర స్నానము చేయమని ధైవాజ్ఞ)

మతసిద్ధాంతం 16 : స్ఖలనము అయిన పిదప కూడా శిరస్నానము జేయుట ఫరజ్ (ధైవాజ్ఞ) గా విధించబడింది.

(మతసిద్ధాంతం 46 క్రింద వివరము కొఱకు చూడండి)

మతసిద్ధాంతం 17 : జనాబత్ (సంభోగము) గుసుల్ చేయుటలో రసూలుల్లాహ్ (స.అ.సం) గారి ఆచరణ విధానము.

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ إِذَا اغْتَسَلَ مِنَ الْجَنَابَةِ يَبْدَأُ فَيَغْسِلُ يَدَيْهِ ثُمَّ يُفْرِغُ بِيَمِيْنِهِ عَلَى شِمَالِهِ فَيَغْسِلُ فَرْجَهُ ثُمَّ يَتَوَضَّأُ ثُمَّ يَأْخُذُ الْمَاءَ فَيُدْخِلُ أَصَابِعَهُ فِي أُصُوْلِ الشَّعْرِ ثُمَّ حَفَنَ عَلَى رَأْسِهِ ثَلَاثَ حَفَنَاتٍ ثُمَّ أَفَاضَ عَلَى سَائِرِ جَسَدِهِ ثُمَّ غَسَلَ رِجْلَيْهِ. مُتَّفَقٌ عَلَيْهِ وَاللَّفْظُ لِمُسْلِمٍ.

https://teluguislam.net

హజ్రత్ ఆయిషా (రజియల్లాహు అన్హా) గారు ఉల్లేఖించారు: మహా ప్రవక్త (స.అ.సం) గారు జనాబత్ గుసుల్ చేయునప్పుడు మొదట తమ రెండు చేతులను కడుగు[illegible] పిదప కుడి చేతితో ఎడమ చేతిపై నీరు పోసి మర్మాంగమును కడుగుకొనెడి వారు. పిదప వుజూ చేసెడి వారు. ఆ పిదప చేతి వ్రేళ్లతో తలవెంట్రుకల వేర్లను నీటితో తడిపి, మూడు దోసిళ్ళ నీళ్లు తలపై వేసికొనెడి వారు తరువాత శరీరము మొత్తము మీద నీరు పోసెడి వారు చివరన రెండు కాళ్లను కడిగేవారు. (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 18 : మజీ వచ్చుట వలన గుసుల్ ఫరజ్ కాదు.**

హదీస్- 52 వ సిద్ధాంతము క్రింద వివరణ చూచుకోండి.

**మతసిద్ధాంతం 19 : వ్యాధి కారణమున సంపూర్ణ పరిశుభ్రత వీలు కాని పక్షమున అదే పరిస్థితిలో నమాజు సలుపుకొనవలెను. కాని ప్రతి నమాజుకు ముందు సరిక్రొత్త వజూ చేసికొనుట అత్యవసరము.**

عَنْ عَلِيٍّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: كُنْتُ رَجُلاً مَذَّاءً فَكُنْتُ اَسْتَحْيِ أَنْ أَسْأَلَ النَّبِيَّ ﷺ لِمَكَانِ ابْنَتِهٖ فَأَمَرْتُ الْمِقْدَادَ فَسَأَلَهٗ فَقَالَ يَغْسِلُ ذَكَرَهٗ وَيَتَوَضَّأُ مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అలీ (రజి) గారు ఇలా తెలిపారు : నాకు మజీ రోగము ఉండినది మరియు మహాప్రవక్త (స.అ.సం) గారితో నియమము తెలిసికొనుటకు సిగ్గుపడుచుంటిని, ఎందుకనగా ప్రవక్త (స.అ.సం) గారి కుమార్తె నా నికాహ్ (వివాహము)లో ఉండెను. కావున నేను హజ్రత్ మిఖ్దాద్ (ర.అ) గారికి ఈ విషయము దైవప్రవక్త (స.అ.సం) గారిని అడుగుమని చెప్పితిని. మహాప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారు. "అటువంటివాడు తన మర్మాంగమును కడుగుకొని వుజూచేసికొనవలెను." (బుఖారీ, ముస్లిం)

నోటు : సంభోగము చేసినప్పుడు వచ్చు ఇంద్రియమును "మనీ" అంటారు. కాని కొన్ని పరిస్థితులలో కేవలము మర్మాంగము వద్ద కలుగు పలుచటి జిగటు పదార్థమును మజీ అంటారు. అది కేవలము ఉద్రేకము వలన కలుగును కానీ మనీ (రేతస్సు) ఎక్కువ జిగటుగా నుండును. మజీ పలుచగా నుండి మర్మాంగమును కేవలము తడిచేయును.

https://teluguislam.net

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنهَا أَنَّ فَاطِمَةَ بِنْتَ أَبِي حُبَيْشٍ رَضِيَ اللّٰهُ عَنْهَا كَانَتْ تُسْتَحَاضُ فَقَالَ لَهَا رَسُولُ اللّٰهِ ﷺ : إِنَّ دَمَ الْحَيْضِ دَمٌ أَسْوَدُ يُعْرَفُ فَإِذَا كَانَ ذٰلِكَ فَامْسِكِيْ عَنِ الصَّلَاةِ فَإِذَا كَانَ الْآخَرُ فَتَوَضَّئِيْ فَصَلِّيْ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَصَحَّحَهُ ابْنُ حَبَّانَ وَالْحَاكِمُ.

హజ్రత్ ఆయిషా (రజియల్లాహు అన్హా) గారు ఇలా తెలుపుచున్నారు. ఫాతిమా బిన్తె అబీ హుబైష్‌కు ఇస్తి హాజా రోగము ఉండెను.

దైవ ప్రవక్త (స.అ.సం) గారు వారికి ఇలా ఉపదేశించారు : హైజ్ (నెలసరి మామూలు) రక్తము నల్లరంగుతో తెలిసికొనబడును. కావున హైజ్ రక్తస్రావం జరుగునపుడు నమాజు ఆచరించకుము కాని అది కాక వేరే రక్తము స్రవించునప్పుడు వుజూచేసి నమాజు ఆచరిరంచుము. (అబూ దావూద్, నసాయీ)

ఇబ్నెహిబ్బాన్ మఱియు హాకిం ఈ హదీసును సహీహ్ అని తెలిపారు.

**మతసిద్ధాంతం 20 :** జునుబీ (సంభోగము చేసిన స్త్రీ, పురుషులు) మఱియు హాయిజా (ఋతుస్రావం) గల స్త్రీలకు మశీదులో ప్రవేశించే అర్హత లేదు.

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : إِنِّيْ لَا أُحِلُّ الْمَسْجِدَ لِحَائِضٍ وَلَا جُنُبٍ. رَوَاهُ أَبُوْدَاوُدَ وَصَحَّحَهُ ابْنُ خُزَيْمَةَ.

హజ్రత్ ఆయిషా (రజి-అన్హా) గారు ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ (స.అ.సం) గారు ఇలా వక్కాణించారు. "నేను జునుబీ మఱియుహాయిజాను మశీదులో ప్రవేశించుటకు అనుమతించను". (అబూదావూద్) ఖుజైమా దీనిని సహీహ్ అని తెలిపారు.

**మతసిద్ధాంతం 21 :** కాలకృత్యములు తీర్చుకొనుటకు పర్దా ఏర్పాటు అవసరము.

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ إِنَّ النَّبِيَّ ﷺ قَالَ : مَنْ أَتَى الْغَائِطَ فَلْيَسْتَتِرْ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

https://teluguislam.net

హ(జత్ ఆయిషా (రజి-అన్హా) గారు అంటున్నారు: మహాప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారు. "కాలకృత్యములు తీర్చుకొనుటకు వెళ్లు వ్యక్తి పర్దా ఏర్పాటు చేసికొనవలెను." (అబూదావూద్)

**మతసిద్ధాంతం 22 : మూత్రము గురించి జాగ్రత్తపడకుండుట సమాధి శిక్షకు కారణమగును.**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ : اِسْتَنْزِهُوا مِنَ الْبَوْلِ فَإِنَّ عَامَّةَ عَذَابِ الْقَبْرِ مِنْهُ. رَوَاهُ الدَّارَقُطْنِيُّ.

హ(జత్ ఇబ్నె అబ్బాస్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు : రసూలుల్లాహ్ (స.అ.సం) గారు ఇలా ప్రవచించారు. " మూత్రం తర్వాత అపరిశుభ్రత వల్లనే సమాధిలో భయంకర శిక్ష కలుగును, కావున మూత్రము విషయములో జాగ్రత్త పడండి" (దారఖుత్నీ, హాకిం, బజ్జార్ మరియు త(బాని)

**మతసిద్ధాంతం 23 : కుడిచేతితో మలమూత్రముల శుద్ధి జేసికొనుట నిరోధించబడినది.**

عَنْ أَبِي قَتَادَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ : لَا يَمَسَّنَّ أَحَدُكُمْ ذَكَرَهُ بِيَمِينِهِ وَهُوَ يَبُولُ وَلَا يَتَمَسَّحْ مِنَ الْخَلَاءِ بِيَمِينِهِ وَلَا يَتَنَفَّسْ فِي الْإِنَاءِ رَوَاهُ مُسْلِمٌ

హ(జత్ అబూఖతాదా (ర.అ) గారు ఇలా ప్రవచించారు. మహాప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారు. "ఎవరైనాసరే మూత్ర విసర్జనము చేయునప్పుడు తన మర్మాంగమును కుడి చేతితో తాకరాదు. మరియు కుడి చేతితో శుద్ధి కూడ చేసికొనరాదు. మరియు ఏదైనా పదార్థము త్రాగునప్పుడు పాత్రలో శ్వాస విడవ రాదు." (ముస్లిం)

**మతసిద్ధాంతం 24 : మరుగుదొడ్డిలో ప్రవేశించక ముందు ఈ దుఆ చదువుట ప్రవక్త (స.అ.సం) గారి ఆచరణ.**

https://teluguislam.net

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: كَانَ النَّبِيُّ ﷺ إِذَا دَخَلَ الْخَلَاءَ قَالَ: اَللّٰهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْخُبُثِ وَالْخَبَائِثِ. . مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అనస్‌బిన్ మాలిక్ (రజి) గారు ఇలా అంటున్నారు. మహాప్రవక్త (స.అ.సం) గారు మరుగుదొడ్డిలోనికి ప్రవేశించడానికి ఉపక్రమించునప్పుడు ఈ దుఆ (ప్రార్థన)పఠించే వారు. "అల్లాహుమ్మఇన్నీ అఊజు బిక మినల్ ఖుబ్సివల్ ఖబాయిసి"
(ఓ అల్లాహ్ నేను దుష్ట జిన్నాతు స్త్రీ పురుషుల నుండి నీ శరణుజొచ్చుచున్నాను) (బుఖారీ,ముస్లిం)

మతసిద్ధాంతం 25 : మరుగుదొడ్డి నుండి బయటకు వచ్చినప్పుడు "గుఫ్రానక" అని పలుకుట మస్నూన్ (ప్రవక్త (స.అ.సం) గారి ఆచారము)

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا أَنَّ النَّبِيَّ ﷺ كَانَ إِذَا خَرَجَ مِنَ الْغَائِطِ قَالَ: «غُفْرَانَكَ». . رَوَاهُ أَحْمَدُ وَأَبُودَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ.

హజ్రత్ ఆయిషా (ర-అన్హా) గారు ఇలా తెలిపారు : మహాప్రవక్త (స.అ.సం) గారు మరుగుదొడ్డి నుండి బయటకు వచ్చి నప్పుడు ఇలా అనేవారు. "గుఫ్రానక" (ఓ అల్లాహ్ నేను నీ క్షమాభిక్ష వేడుచున్నాను.) (అహ్మద్, అబూదావూద్, నసాయీ తిర్మిజీ మరియు ఇబ్నేమాజా)

https://teluguislam.net